
# యజ్ఞం

సింగరాజు రామచంద్రమూర్తి



"నా పేరు సోమయాజులే. మా ఆవిడ పేరు సోమి దేవమ్మ— ఆ మాట మా ఆవిడతో మాత్రం అనకండి— పోట్లాడు తుంది మీతో కాదు, నాతోనే! ఎందుకంటే దాని పేరు చక్కగా రాజ్యం కనుక" అంటాడు రాజు ఎందువల్లనంటే....

"ఓయ్, చెప్పవోయ్—నీకీ నెలలో ఏమేం కావాలో" అన్నాడు వంటింట్లో బాసెం పెట్టుక్కూర్చున్న రాజు.

"రాసుకోండి. మూడు చీరెలు, దుప్పట్లు మంచి డిజైను వి నాలుగు...."

"వాళ్ళ నెక్లెసు ఒకటికూడా రాసుకోనా" అడిగాడు రాజు ఉత్సాహంగా. మూతి ముడిచింది రాజ్యం. "వాళ్ళ నెక్లెసు బావుండదు. మంచి లావుపాటి కంఠె ఒకటి కావాలి పే..."

"హోల్డాన్. హోల్డాన్, ఇల్లు కట్టాల్దామను కుంటున్నాము కదా. అప్పుడు ఆ కీలు ఊచలు కోసం ఇనుం కొన్నప్పుడు ఆ చేత్తోనే కంఠె"

ఫకాలున నవ్వింది. రాజ్యం "మీకేదో పెద్ద శిబి, దధీచిల్లా "ఏం కావాలోయ్" అని అడుగుతారేం?"

అప్పటి రాజ్యం ముఖం చూస్తే రాజుకి ముచ్చట వేసింది. అయితే ఆ ముచ్చటని ముఖంలో కనబడనివ్వకుండా ఆపేశాడు. ప్రేమ శిక్షణ జరిగేటప్పుడు ముచ్చట్లు ముద్దులు ఉండకూడదని అతని సిద్ధాంతం "ఇదుగో రాజ్యం గత ఆర్నెల్లుగా ఈ విధంగానే నీ దగ్గర సరుకులకి లిస్టు రాసుకుని సాయంత్రానికల్లా అన్నీ తెచ్చి నీకు అప్పచెబుతున్నాను. కద! ఇంకా నువ్వు మన ఈ దైనందిన కార్యక్రమానికి ఐ మీన్ ఈ మాసిక కార్యక్రమం"

"స్టాప్. మాసిక, సంవత్సరిక అనకండీబాబు, శుభమా అని అవేం మాటలు?"

"ఆల్ రైట్. ఇప్పుడు సరుకులు చెప్పు"

"రాసుకోండి. కందిపప్పు మూడు కిలోలు"

"శాంతించు రాజ్యం. అంతకోపం పనికిరాదు. కందిపప్పు అంత కొని ఇంక నేనుచేయగలిగేందేముంటుంది?"

"అంతే మరి తప్పదు. మొత్తం అయిపోయింది. అదే కాదు. సరుకులన్నీ ఈ సారి బాగా ఎక్కువగా తేవలసిందే! మా అక్క బావా రావడంతో మొత్తం కర్పూరంలా అయిపోయాయి!"

"హాతోస్మి....ఐ మీన్–వాళ్ళు వచ్చినందుకు కాదు సుమీ! చాలా ఆనందం వాళ్ళు వచ్చినందుకు. ఇంతకీ అలా పనేమీ లేకుండా వాళ్ళెందుకు వచ్చినట్లు?"

"పనేమిటండి? నేనంటే వాళ్ళకి చాలా ముద్దు కనుక!"

"ఏమిటి మీ బావగారిక్కూడానా?"

"ఛ, అవేం మాటలు–పెద్దవారు ఆయన"

"సరే ముక్కు. తరువాత?"

"వాళ్ళింట్లో నేను చాలా రోజులు ఉండి చదువుకున్నాను కదండి, అందుకన్నమాట! చెల్లెల్లాగా-ఆయనకి చెల్లెళ్ళు తెరుగదా! అందువల్ల ఓ పది పదిహేను రోజులు మన కాపరం చూసి పోదామని వచ్చారు."

"రంగ రంగ!....సరే మన సరుకుల్లిష్టు చెప్పు. అప్పుడు మన పర్సులో ఏం మిగిలి ఉంటుందో చూసు:ని...."

"రాసుకోండి. పసరపప్పు రెండుకిలోలు"

"హత్య, హత్య. పెసరపప్పు ఎంతనుకున్నావు ధర? అయినా కట్టిపొంగలి చేసుకు తింటావా ఏమిటోయ్ రోజూను?"

"పండగల కాలం-కుంకుడుకాయలు కిలో"

"ఆ రసమే తాగుదామా? కిలో ఆర్రూపాయలు, అదీ ఈ క్షణానికి. బజారు వెళ్ళే క్షణానికి ఎంతవుతుందో ఏమిటో."

"నూనె మూడున్నర కిలోలు"

కాగితం, పెన్ను కింద పెట్టేశాడు రాజు. "చూడమ్మా రాజ్యం, నువ్వు ఎరుపా, నలుపా?"

"దబ్బపండు ఛాయ!" నవ్వింది రాజ్యం. ఆమె చెప్పింది నిజమే-అందుకే అంత ధీమాగా చెబుతుంది.

"అవునా, మరి నేనో?" అడిగాడు రాజు.

"ఫరవాలేదు. చామనచాయకు కొంచెం అటు, ఇటుగా"

"ఇటు అనకు అశే! ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి నల్లబడిపోయానుగాని, మా బామ్మ ఏమంటుంది ఎప్పుడూ?"

"పెళ్ళిచూపులు చూసిచూసి నల్లబడ్డాడు మా నాయన అంటారు"

"అవునవును. ముందే నువ్వు కనబడి ఉంటే బోలెడు రంగు మిగిలేది నాకు"

"అవును పాపం, అంతమంది కాదన్నారెందుకండీ మిమ్మల్ని?"

"ఛత్! ఎవరా మాటన్నది? 'మేమంటే మేమని' ఎగపడిపోతే అందరూను! చివరికి విసిగి చీట్లు తీస్తే నీ పేరు వచ్చింది....వదిలెయ్ ఆ మాట. కనుక మనిద్దరం రంగు గలవారమే కనుక, నలుగులు పెట్టి పాటలు పాడుకుంటూ తలంట్లోసుకోవలసిన అవసరం మనకి లేదంటాను-ముఖ్యంగా నీకు! తడిబట్టతో అలా ముఖం తుడిస్తే పాలరాయిలా తళతళ లాడతావు!"

"ఎంత తైరు కొట్టినా తప్పదు స్వామీ పండగ దినాలు—పని వాళ్ళకీ వాళ్ళకీ ఇవ్వాలి. మూడున్నరా తప్పదు".

"ఎలాగోయ్ రాజ్యం, సంసారం గడపటం? అన్నట్లు చెప్పాలా నీకు, ఇంటాయన ఇంటి అద్దె పెంచమన్నాడు."

"ఎంతేమిటి?"

"ఒక్క దెబ్బతో ఏభయి రూపాయిలు పెంచాడు. పాపం తనూ పెంచాలని అనుకోలేదుట. కాని పన్ను పెంచడం వల్ల తప్పలేదుట. కనుక ఇక నుంచి మూడు పచ్చనోట్లు ఇచ్చుకోవలసిందే!"

"అబ్బాయిగారి కళ్ళు పచ్చపడాలిసిందే! లాభంలేదు గాని సార్, ఒక యిల్లు కొని పారవెయ్యండి. ఈ బాధలు పడలేరు యువరాజావారు."

"ముందు తమరు స్నానానికి లేవండి. మళ్ళీ ఆఫీసు టయిమయిందని ఎందులుతొక్కుతారు"

"సైలెన్స్. ముందు ఇంట్లో ఆర్థికపు అత్యావసర స్థితి అమలు జరపడం గురించి మాట్లాడి తీరవలసిందే! అన్నట్లు ఈ నెల జీతం నా ఒక్కడికే సరిపడ వస్తుంది. అంతే!"

"అంటే?"

"పదిహేను రోజులు సమ్మె చేశాము గదా! అందువల్ల "ఇదుగో అబ్బాయ్, నీకు సరిపడే జీతం. మీ ఆవిడని వేరేదారి చూసుకోమను" అంటారన్నమాట! పాపం నీ గతేమిటో ఈ నెల? ఉపోషాలు ఉండగలవా రాజీ?"

## పలక మీద బలపం గీతలు

బొగ్గు పొడితో
అలికిన పలక
ఈ అమావాస్య రాత్రి
ఆకాశం!
ఆకాశం పలక మీద
పసివాడు గీసిన
బలపం గీతలే
ఈ దీపావళి!

వి. పి. చందన్‌రావ్

"నాకేం ఖర్మ? హాయిగా మా పుట్టింటికి లేసూ. అయినా మీరే గదా, మానాన్న ఉత్తరం రాసినా పంపనిది!"

"వీరనారివి—యుద్ధాలలోకి వెళ్ళవలసినదానివి. వదిలేయ్, ఇంతకీ ఇప్పుడు మనకి రాబోయే జీవితానికి సంపద బడ్జెట్ తయారవాలి."

"జానెడు బట్ట ఉంది చీర కట్టుకోమన్నట్లుగా ఉంది.!"

"వెరిగుడ్, వెరిగుడ్ కట్టుకోచూద్దాం!"

"వెధవమాటలు. నేను స్నానానికి పోతున్నాను వంటచేయాలి."

"గొప్ప అయిడియా వచ్చిందోయ్ రాజ్యం, అలాగే నిలబడు. ఎటూ నువ్వు పెళ్ళిళ్ళకూ సమారాధనలకూ సరిపడ సరుకులు చెబుతున్నావు కనుక నిన్ను పదిహేను రోజుల బడ్జెట్‌లో ఇమడ్చడం కష్టం కనుక గొప్పప్లానేశాను."

"ఎక్కడయినా అప్పుచేద్దామనా?"

"నాన్సెన్స్. బయట అప్పు ఛస్తే చేయను. ఆఫీసులో రావలసినవన్నీ తీసేసుకున్నాను—

ఒక పదిహేను లేక పదిరోజులు కళ్ళు మూసుకోవడం."

"భోజనం మానేయమనా అర్థం!..."

"అది కాదు. ఒక్కపదిరోజుల పాటు మిత్రుడి ఇంట్లో తల దాచుకొనుట! తద్వారా ఖర్చు పదిరోజులకి మాయంకాద! అప్పుడు మళ్ళీ ఇల్లు చేరుకుని ఇలసాటిలేని మేటిజంటలా సరసాలాడుకుంటూ బ్రతుకులు-ఎలా ఉంది మనప్లాను?"

"ఏడిసినట్టుంది. ఆ ఏడిచే ఏదుపేదో మా ఇంటికే పోతేపోలా?"

"ఛత్-చెడి చెల్లెలింటికన్నట్లు జీతం రాలేదని మావగారింటికి వెళ్ళడమా—నాన్సెన్స్! "అయితే మీ ఖర్మ.... ఇంతకీ ఏ మిత్రుడ్ని ఉద్ధరించబోతున్నారు."

"ఇంకెవరు? మా విశ్వనాధుడు. వాడికీ మనకీ ఇంచు మించు ఒకేసారి పెళ్ళయింది కద! వాడి కొత్తకాపురం చూసి వచ్చుటకు వెళ్ళుచున్నామన్న మాట! వాడికీ ఇప్పుడు శలవలు కదా-కాలక్షేపంగానూ ఉంటుంది. అన్నిటికన్నా ముఖ్యం వాళ్ళవూరు వెళ్ళటానికి బస్‌చార్జి ఎక్కువకాదు కద! అయిదు రూపాయిల్తో ఇద్దరంవెళ్ళపోతాము. సర్దమ్మా బట్టలు"....

o o o

"ఏరోయ్ ఎప్పుడు రావడం?" అన్నాడు విశ్వం, సూట్‌కేసుతో దిగుతున్న మిత్రుడ్ని చూడగానే.

"రెండుమూడు రోజులయిందిరా. మీ ఇల్లు దొరక్క రోడ్లమ్మట తిరుగుతున్నాం. నీ బొంద, సామానుతో ఎదురుగా కనబడుతుంటే అదేం ప్రశ్నరా! కాలేజీలో కూడా ఇంత తెలివి తక్కువగానూ మాట్లాడుతావా—అపునుగాని కుర్రాళ్ళు నీకేం పేరు పెట్టార్రా?"

"నిన్ను చూశాక ఆముదం గాడి ఫ్రండు అని పెడతారుట. వెళ్ళి కనబడిరా" అని బిగ్గరగా "ఏమేవ్ ఈ అమ్మాయినిలా నిలబెట్టేశాం మేం ఇద్దరమూను రా, రా" అన్నాడు.

లోపల నుంచి గబగబ ముందు గదిలోకి వచ్చిన పద్మావతి "ఎందుకలా గావుకేక లెడతారు? చూశారా రాజ్యం, నేనేదో అంతఃపురంలో ఉన్నట్లు? తను తీసుకున్న ఈ రెండు గదుల ఇంట్లో ముందుగదిలో ఏంజరుగుతోందో రెండవ గదిలోకి వినబడదా?" అని.

"సంతోషించాంలేవోయ్, రెండు గదులు అన్న మాట ఇంటి మామ్మగారు విందంటే తోలు వలుస్తుంది. ఆ పక్కన వున్న "చదరపు మీటరు" వైశాల్యంగల వంట ఇల్లు మర్చిపోతే ఎలా? ఒరేయ్ రాజూ, ఈ మాటిటువంటిఇంటిలోకి మా గర్భగుడిలోకి వెళ్ళినట్లువెళ్ళాలిరా!"

"అంటే?" అర్థంకాక అడిగాడు రాజు.

"దేవుడు గుడి అంటే నీకు తెలియదు కాబోదు. మీ ఆఫీసరు కూర్చోడూ, అటువంటి దన్నమాట"

పద్మ, రాజ్యం లోపలికి వెళ్ళిపోయారు నవ్వుకుంటూ....

రాత్రికి ఒక బాచ్ ముందుగదిలో, మరొక జంట రెండవ గదిలో పడుకున్నారు. "ఇప్పుడు మరో జంట వస్తే" అన్నాడు రాజు.

విశ్వం నవ్వి "షిఫ్ట్‌మీద సినిమాలకి వెడతాం" అన్నాడు.

మర్నాడు పొద్దున్నే బకెట్ పుచ్చుకుని బయల్దేరిన రాజుని చూసి పద్మ "కొంచెంసేపు ఆగండి అన్నయ్యగారు" అంది.

"ఎందుకు"....అతనూ, వీళ్ళంతా ఎవరు? హాస్టల్లో ఉన్నట్లుందేమిటి?" అన్నాడు ఆశ్చర్యపోతూ. ఉన్న నాలుగు గజాల పెరట్లో సుమారు పదిమంది కుర్రాళ్ళు తిరుగుతున్నారు.

పద్మ నవ్వి మెల్లగా "ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ పరీక్ష కుర్రాళ్ళు. మా ఇంటావిడ తన గది ఖాళీ చేసి వీళ్ళకిచ్చింది ఈ నెలంతా. ష్, ఆవిడ వస్తున్నారు" అంది.

అప్పుడే వచ్చిన విశ్వంతో

"ఒక్క క్షణం నాయనా! ఈ దూకుడు ఒక్క అరగంట ఉంటుంది. ఆ తరువాత ఇల్లంతా ఖాళీ! ఈ కాస్త మనం ఓపిక పడితే"

"వీళ్ళంత ఇస్తారేమిటి?" మెల్లిగా అడిగాడు రాజు విశ్వాన్ని. విశ్వం చెప్పాడు. అదిరిపోయాడు రాజు "అయ్యబాబోయ్, ఇల్లు మొత్తం ఇచ్చేస్తే పోలా ఇంకా మూడురెట్లు వస్తుందిగా"

"ఏడిసినట్లుంది నీ బోడి సలహా. ఇప్పుడు నన్నే ఖాళీ చేయమంటూంది ఆవిడ. బిగ్గరగా అనకు" అన్నాడు విశ్వం.

బోరుగా, హుషారుగా కాలం గడిచిపో తోంది. రెండు జోడాలకి! ఒక రోజు అందరూ కలిసి సినిమాకి వెళ్ళారు. తడిసి మోపెడవడంతో మళ్ళీ సినిమా ప్రసక్తి తేలేదు.

"వచ్చి పదిరోజులయింది. ఇక రేపు వెడతాంరా" అన్నాడు రాజు ఒక రోజు.

అహ్వాళ వాళ్ళంతా భోజనాలు చేస్తుంటే ఇంటావిడ కూడా వచ్చి కూర్చుంది "మీరుంటే నా బాగా ఉండమ్మాయి. మా విశ్వనాథం, పద్మ మంచివాళ్ళనుకుంటే మీరూ అటువంటి వాళ్ళే వచ్చారు. ఈ ఊరు బదిలీ చేయించుకో రాదమ్మాడూ, మనింట్లోనే మరో గదిస్తాను" అంది ఆవిడ.

"అవును మామ్మగారు. బాగానే ఉంటుంది గాని ఏటా ఈ ఇంజనీరింగ్ కుర్రాళ్ళు నెలా, మెడికల్ కుర్రాళ్ళు నెలా ఈ క్యూలో నిలబడతారు. మా ఊళ్ళో అద్దె ఇళ్ళలో కనీసం ఈ బాధలులేవు" అన్నాడు రాజు నవ్వుతూ.

"అవున్నాయనా, ఏం చెయ్యమంటావు చెప్పు? బిడ్డల్లాంటి వాళ్ళు కనుక చెప్పినా తప్పు

...సు మా అబ్బాయి బొంబాయిలో సైన్సాఫీ ...రో పదోకదా వాడికి వచ్చేది సగం ఇంటి ...కే పోతుంది మీ పాట్లు నేను కొడుతున్నా ... నాకు తెలుసున్నాయినా! కానీ ఏం ...ను? నాకొడుకు కడుపు నిండాలంటే మీ ...ట నేను కొట్టాలి."

అప్పటి ఆవిడ ముఖం చూసి, చలించి ...యాడు రాజు. "ఛ, ఛ, అలా అనుకోకండి ...మ్మగారు అన్నాడు బాధగా.

రాజ్యం, రాజు ఇల్లు చేరుకున్నారు మళ్ళీ.

"...ముత్తానికి చాలా సరదాగా గడిచి ...యాయి పదిరోజులూను. ఉన్నట్టే తెలియలు" ...ది రాజ్యం,

## చరిత్ర మొదలైనచోట

...ఆ చీకటి పొరల్ని
...వ్వుకుంటూ పోతే
...రిగ్గా చరిత్ర మొదలైనచోట
...కో చిన్న కపాలం దొరికింది!
...ంకా పళ్ళ మధ్య
...చ్చి మాంసపు పోగులున్నాయి
...ఆ కళ్ళ గుంటల్లో చీకటంత కోపం
...న్ను చూసి నుదురు చిట్లిస్తూ
...ద పడింది నవిలి తినెయ్యడానికి
...త్తుమందిచ్చి
...ంటికి పట్టుకొచ్చి
...ద్దును గదా!
... కపాలం నాదే
...న్ను వెక్కిరిస్తోన్నట్టు
...ంచే నేనింకా
...రిత్ర మొదలైనచోట
...న్నానన్న మాట!

తనికెళ్ల భరణి

రాజు పెద్దగా నవ్వాడు "మాడమ్, మనదేశ ఆర్థిక స్థితి బాగుపడాలండే నాలాంటి వాడిని ఆర్థిక మంత్రిగానో. కనీసం సలహాదారుడుగా పెట్టుకోవాలి...." అన్నాడు.

"ఏముంది అందర్నీ విదేశాలకు వెళ్ళిపొమ్మని సలహా చెప్పేవారు అంతేగా! అలా ఎన్నాళ్ళని తలదాచుకుంటారు?"

"పొరపడ్డావోయ్ రాజ్యం. అదొక స్ట్రాటజీ అన్న మాట. పూర్వకాలం ఆషాడ మాసాలు. తరువాత! పురుళ్ళు, పెళ్ళిళ్ళు—వీటన్నీ మాత్రం మామగారు కొన్నాళ్ళు ఆడపిల్లని తీసుకు వెళ్ళడమూ అల్లుడు ఆర్థికంగా కోలుకునేందుకే! అన్నట్లు చెప్పావే కావు మనపురు

డెప్పుతోయ్!"

"నాది మాత్రం మరో ఏడు నెలలకి. మీది నాకు తెలియదు"

వచ్చిన మూడవరోజున ఆఫీసు నుంచి వచ్చి గారెని అల్లపచ్చడిలో ముంచి నోట్లో పెట్టుకోబోతూ వాకిలివైపుచూసి కొయ్యబారిపోయాడు రాజు.

"సామానలా లోపల పెట్టవోయ్" అంటూ పని ఎక్కడ పెట్టాలో సూచనలిస్తున్నాడు విశ్వం. వెనకగా పద్మ, ఆ వెనకగా గోపాలరావు అతని భార్య సరోజ—? ఏమిలేదురా, అలా తెల్లబోతావేం? మన గోపీ, వాడిభార్య మా వూరు వచ్చారు. సరే అందరం మొన్న గడిపిన రోజులు ఇట్టే గడిచి పోయాయి. ఉన్నట్టే లేదు" అంది మా ఆవిడ "మాకు సెలవులు, పైగా కృష్ణానదిలో స్నానాలు చేయాలని మనసుగానూ ఉంది. ఎప్పుడో చిన్నప్పుడు చేశాం. అమ్మవారిగుడి—ఇవన్నీ కలిపి లాగేశాయనుకో. అందరం కలిసి వచ్చేశాం ఇక ఆగలేక."

పళ్ళెంలో పడిపోయింది తుంపిన గారె ముక్క రాజుకి.

"చాలా మంచి పని చేశారన్నయ్యగారు; అందులోనూ దీన్ని—ఈ సరోజని తీసుకు రావడం—ఏమే ఇప్పుడు నాకు కనబడేది" కోప్పడుతోంది రాజ్యం నవ్వుతూ.

"వీళ్ళిద్దరూ బంధువులుకూడా కాదుపద్మా సరి సరి! ఒరేయ్, అదేం చూపురా, గొంతు కడ్డం పడ్డట్టు-ఉండు అంటూ" తలమీద ఒకటి వేశారు రాజుకి గోపాలరావు.

రాజ్యం పకపక నవ్వుతూ "మరింకోటి వేయండి అన్నయ్యగారు ఎంతయినా నేను వేయడంబాగుండదు కద!" అంది విశ్వాన్నుద్దేశించి.

ఒకపూట అయితే "బియ్యం ఉదయానికి మాత్రం వస్తాయి. రాత్రికి తెస్తేనే వంట" అని చెప్పేసింది.

"గోవింద! ఏం చేయమంటావు ధర్మపత్నీ?" అని లబోమన్నాడు రాజు.

"సంచీ పుచ్చుకుని బయలుదేరండి రాజావారు".

"ఎలాగా—పైసాలేదుచేతిలో, దేవుళ్ళతాలు. అప్పు చేయడంఇష్టంలేదు."

లోపలనుంచి గోపాలరావు, విశ్వం, పద్మ, సరోజ అంతా వచ్చేసి రాజుచుట్టూ నిలబడ్డారు. "మధ్య తరగతి మహారాజుగారు రాత్రికి తలయినా తాకట్టుపెట్టి మనకు అన్నం పెట్టి తన పరువు నిలుపుకోబోతున్నారు" అన్నాడు గోపాలరావు.

తెల్లబోయి చూశాడు రాజు. అందరూ నవ్వేశారు. "ఓరీ, పిచ్చిరాజా, మనందరం మధ్య తరగతి ప్రతినిధులం. సంఘానికి వెన్నెముకలం! పరువు కోసం మన సర్వస్వాన్నిపణం పెడతాం. నువ్వుజీతం తగ్గుతోందని తలదాచుకునేందుకు మా ఇంటికి వచ్చావు. ఎలాతెలుసు

నంటావా? మీ ఆవిడే చెప్పింది. సరే, నాకూ గోపాలానికీ అస్సలు జీతాలే లేవు. ఎప్పుడో ఇస్తారు. ఎలా బతుకుతున్నామనా?—అడగకు. బంధువుల దగ్గరకు చేరు కోవడం ఇష్టం లేదు. సిగ్గుకూడా. అందువల్ల గోపాలం నా దగ్గరకు వచ్చాడు. మొదటిరోజు ఫోజు కొట్టాడు చూసేందుకు వచ్చానని! నా నాదగ్గం మాత్రం ఏముందని? నీదగ్గరకు వచ్చిపడ్డాం—పదిహేను రోజుల జీతం వస్తుందిగద అని!

"ఆఁ మేమందరం ఒక్కచోటకదా....ఇప్పుడు ఆడవాళ్ళని అలా వదిలిపెట్టి మీరు ముగ్గురూ వీధుల్లో కాసేపు తిరిగిరండి. ఒక్క అరగంట ఊ,, క్విక్- సమాధానాలు చెప్పబడవు గనుక ప్రశ్నలడగకండి" అంది రాజ్యం నవ్వుతూ. అనడమేమిటి, ఇంచుమించు వాకిట్లోకి నెట్టేసింది వాళ్ళని.

అరగంట గడిపి వాళ్ళు ఇల్లు చేరుకునేసరికి వంటిఇంట్లోంచి వంట గాలివాసనలకి ఆశ్చర్యం వేసింది వాళ్ళకి. "కాళ్లు కడుక్కోండి, గంధర్వులు అన్నాలు వడ్డిస్తారు," అంది పద్మావతి. సరోజ కాళ్ళకి నీళ్ళిచ్చింది.

కంచాల దగ్గర కూర్చున్న మగమహారాజులకు మతులుపోయాయి!

"పూర్తిగా అడిపోయా. ఏమిటి ఈ అకస్మాత్ సంపదకు కారణం- ముందు సిగరెట్లిప్పించి.."

"అదే సంపదకు కారణం" అని రాజ్యం నవ్వింది.

"అంటే?"

"జీతాలురాగానే మినపప్పులు, కందిపప్పులు ఎలా తగ్గించాలో చెప్పగలరుకాని సిగరెట్లు మాత్రం తగ్గించరు, మళ్ళీ డబ్బులుంటాయి ఉండకపోతాయి అనిహోల్ సేలున నెలకి సరిపడే తెచ్చేసుకోవడమా! మీసిగరెట్ పెట్టెలన్నీ రోడ్డు మూలమీదనున్న బడ్డీకొట్టువాడికి పంపేశాము వాడు మన పనిమనిషి కొడుకేకదా! పైగా మీ బ్రాండ్ సిగరెట్లు దొరకడంలేదుట కద- పాపం ఎంతో సంతోషపడిపోయాడండి కుర్రవెధవ!" అంది రాజ్యం.

"అయ్య బాబోయ్" ముగ్గురూ తలల మీద చేతులువేసుకున్నారు.

"ఒక్కటలేనా కనీసం?"

"అర కూడా లేదు."

పద్మ అందునుంది "మరి మన ఇంట్లోవికూడా బజారుకెళ్ళిపోయాయి విశ్వనాధంగారోయ్." అని నవ్వి "సరోజా ఇక నీ వంతు" అంది.

"మరి మనవంతులేకపోతేతప్పుకదా! ఒక్క కథా పడిచావదు పాపం మీరు రాయడం మాత్రం రోజుకొకటి రాస్తారు. వాటి కూతళ్ళు లాగా రానూపోనూ ఖర్చులకి స్టాంపులు కథలు మాని ఈ మధ్య నవలలు కూడా మొదలు పెట్టారుగద. ఆ పోస్టుమాను ఒక్కడే గోల! "మాస్టార్ని మా పోస్టాఫీసుకి వెళ్ళి తెచ్చుకోమనండి అమ్మా, మోయలేక నేను చస్తున్నానని" వీటికోసం ఇంటినిండా తెల్ల కాగితాలు పోస్టాఫీసుల్లోలాగా స్టాంపులకి ఒక పుస్తకం! మా తమ్ముడికిచ్చి మొత్తం అమ్మించేశాను- వస్తూ వస్తూ ఆ డబ్బులు తెచ్చుకున్నామన్నమాట నేనూ పద్మనూ!" అందిసరోజ.

"తెలిసిందా సార్ ఇవన్నీ కలిపి మీకు విందుచేశాం! చేస్తాముకూడా. "మధ్యతరగతి మధ్యతరగతి" అని తిట్టుకుంటూ కూర్చోకండి. ఎలా పొదుపు చేయాలో, ఎలా దుబారా తగ్గించుకోవాలో ఆలోచించండి." అంది రాజ్యం.

ఆడవాళ్ళు ముగ్గురూ నవ్వారు,

మర్నాడు జీతం తెచ్చుకున్న రాజు "రాజ్యం చెప్పు, మళ్ళీ సరుకులు లిస్టు. నెల మొత్తం మీద ఈ డబ్బుని పంచేందుకు మగరాజు, ఆ సరుకులు నెలలోపున ఆవకుండా చూసేందుకు ఆడది—యజ్ఞం చేసినంతపని! అందువల్ల మగవాళ్ళమంతా సోమయాజులమే" అన్నాడు.

"మేమంతా సోమిదేవమ్మలమా—ఖర్మ, అదేం పేరండి బాబు" అంది రాజ్యం.


విశాఖపట్నం రేవు
పరిశ్రమలకు
అయస్కాంతం
ప్రగతికి
రాజమార్గం

విశాఖపట్నం పోర్టు ట్రస్టు